## పేద ప్రజల సంక్షేమానికే

# టిడిపి ఉద్భవం

◆ టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పుట్ట రజనీకాంత్



**స్టేషన్‌ఘన్పూర్,నవభూమిమార్చి 29**పేదప్రజల సంక్షేమానికే లక్ష్యంగా టిడిపి ఉద్భవించినధనితెలుగుదేశంపార్టీనియోజక వర్గ మాజీ ఇంచార్జ్ పుట్ట రజనీకాంత్ అన్నారు.తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో శనివారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ పుట్ట రజినీ కాంత్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగానిర్వహించారు.ముందుగాస్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి, తెలుగుదేశం పార్టీజెండానుఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేశారు, తదనంతరం ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ, తెలుగుదేశం ఆవిర్భావం ఒక సంచలనం అని అన్నారు.ఆనాడు స్వర్గీయ నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా పేదవారి ఆకలి తీర్చేందుకు రెండురూపాయలకే కిలో బియ్యం అందించారన్నారు.,సమాజమే దేవాలయమని -ప్రజలే దేవుళ్లని నినదించారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం లో పేద ప్రజలకు అన్ని విధాల న్యాయం జరిగిందన్నారు.వెనుకబడిన, బడుగు బలహీన వర్గాలను సామాజికంగా ఆర్థికంగా,రాజకీయంగాఆదుకొని అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం అని,తెలుగు ప్రజలు ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి ధర్మారెడ్డి, నాయకులు మేకల రమేష్, ఎల్లయ్య, ఆరూరి రాజు,కలకోట రమేష్,కొట్టే దామోద ర్, అశోక్ రెడ్డి,కే వెంకటేష్, సిద్ధి రాములు,అనిల్, నాగ వల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తీసుకున్న రుణాలు

# సకాలంలో చెల్లించాలి

◆ అపరాధ వడ్డీ తగ్గించుటకు జిల్లా అధికారి అనుమతి తీసుకుంటాం

◆ పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి

**స్టేషన్ ఘన్పూర్,నవభూమి మార్చి 29** రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సహకరించాలని పిఎసిహెచ్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం కార్యాలయంలోశనివారం పిఎసిఎ స్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘకాలిక రుణాలు, పంట రుణాలపై అపరాధ వడ్డీ తగ్గించుటకు జిల్లాసహకార అధికారి అనుమతి కోరడం గురించి,సంఘం పరిధిలోని గ్రామాల్లో యాసంగీ సీజన్ 2025 వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వాహణకొరకు,కొత్తగా చిల్పూర్,ఘన్పూర్ మండలాలలో సిఎస్సి సెంటర్లు పెట్టుటపై జమా-ఖర్చులపట్టికలు పరిశీలించుటగూర్చి సిబ్బందియొక్క జీతాలు పెంచడంగూర్చి పాలకవర్గంసభ్యులతో చర్చిం చి ఏకగ్రీవంగా తీర్మానంచేసి ఆమోదింపచేయడం జరిగింద న్నారు.ఈసమావేశంలో సీఈవో మగ్దూం అలీ,పీఏసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర.నాగరాజు పాలకవర్గ సభ్యులు చింత ఎల్లయ్య, తోట సత్యనారాయణ, చల్ల సత్తి రెడ్డి, చట్ల యాకయ్య, తోట అంజయ్య, వక్కల లక్ష్మి, గుగులోతు ఉమ్లా నాయక్, కేశిరెడ్డి రగోత్తం రెడ్డి, మారే పల్లి కిషన్ రెడ్డి, వెన్నం రమ సహకారసంఘం సిబ్బంది పాల్గొన్నారు.





# నవభూమి వరంగల్

అనుబంధం

30 మార్చి ,2025 ఆదివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in

## డా.బాబూ జగ్‌జీవన్‌రామ్, బి.ఆర్.అంబేద్కర్ల జయంతి ఉత్సవాలపై

# సన్నాహక సమావేశం

**జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 29** జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, జనగాం జిల్లా.పత్రిక ప్రకటన డా.బాబు జగ్జీవన్రామ్ బి.ఆర్. అంబేద్కర్ల జయంతి ఉత్సవాలపై షెడ్యూల్డ్ కులాలు తెగలు, ఉపకులాలు వివిధ సంఘాల నాయకులతో శనివారం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ)అధ్యక్షతననిర్వహించడం జరిగి%శీ%ది. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృధి అధికారి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిచుటకు తగిన సుచనలు సలహాలను వివిధ సంఘుల నాయుకులు ప్రతి పాదించినారు.ఈసందర్భంగా ఉత్సవ కమిటిని ఎన్నో కోవడం బరిగినది. గౌరవ అధ్యక్షులుగా: మేడ శ్రీనివాస్,అధ్యక్షులుగా పారనంది.వెంకటస్వామి (రిపోర్టర్) ఉపాధ్యక్షులు:దూసరి ధనలక్ష్మి, కందుకూరి ప్రభాకర్,తిప్పారపు విజయ్, బానోతు ధర్మభక్షం, ప్రధాన కార్యదర్శిలుగా గద్దల సాయికుమార్,కన్నారపు శివశంకర్, గద్దల కిశోర్,కార్యదర్సి బోట్ల శేకర్,గజ్వెల్లి ప్రతాప్ పాలమాకుల జితేందర్,పత్రి నర్సయ్య కోశాధికారి సుద్దాల కుమారస్వామి,బత్తిని యాదయ్యలు ఏకగ్రీవంగా ఏ%శీ%పికయ్యారు

## పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని

# ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## కాటారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్



**కాటారం,మార్చి 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లు,66 మోసాలు,420 హామీలతో అధికారం లోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో జర్నలిస్ట్ లకు ఇళ్ల పట్టాలు ఇస్తాను అని మాట ఇచ్చి అధికారం లోకి వచ్చిన తరువాత జర్నలిస్ట్ లను విస్మరించారని పేర్కొన్నాడు.వెంటనే ఎలాంటి వివాదాలు లేని పట్టా భూములను జర్నలిస్ట్ లకు అందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి,వెంటనే అట్టి స్థలాలకు పట్టాలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశాడు.లేని పక్షంలో జర్నలిస్ట్ లకు మద్దతుగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ఒక ప్రకటన లో తెలియజేసాడు.

# ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 29** ప్రజలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలు ఆవుతాయని,శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాదిపండుగ సందర్బంగా. ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని అందరు కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని జిల్లాకలెక్టర్ ఆకాంక్షించారు

# విత్తనాల కంపెనీ సీడు డీలర్ల పై పిడి యాక్ట్, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి



**మంగపేట, మార్చి 29(నవభూమి):** ఏజెన్సీ ప్రాంతాలలో విచ్చలవిడిగా మొక్కజొన్న నకిలీ విత్తనాల అమ్మకం మొక్కజొన్న పంట చేతికి రాకపోవడంతో మనస్థాపానికి గురై రైతు ఆత్మహత్య తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మాజీ సభ్యులు రాజమల్ల సుకుమార్ ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో 1000 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలు పంట పొలాల్లో వేసి మొక్కజొన్న మొక్క పెరిగింది తప్ప మొక్కజొన్న కంకి గింజలు రాలేదని రైతులు మాకు నకిలీ విత్తనాలు ఇచ్చిన బహుళ జాతి కంపెనీకి చెందిన సీడ్ వల్ల రైతులు తీవ్ర నష్టపోయినారు అనిఅన్నారు. అమాయక గిరిజన రైతులను మోసగించిన బహుళ జాతి కంపెనీలపై మరియు ఆర్గనైజర్లపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నామమాత్రపు కేసులు కాకుండా పిడి యాక్టు పెట్టవలసిందిగా వ్యవసాయ ఆధారిత కుటుంబాలను ఉద్దేశపూర్వకంగా మోసం చేసిన ఈ కంపెనీలపై నిషేధం విధించేలా చర్యలు తీసుకోవాలని విత్తనాలను అమ్మిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుని నష్టపోయిన రైతుకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి అమాయకపు రైతులను ఆదుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి నకిలీ విత్తనాలు ఏజెన్సీ గ్రామాలలో అమ్మకుండా వ్యవసాయ శాఖ కఠినంగా వ్యవహరించాలని సుకుమార్ కోరారు.

## పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని

# ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**పాలకుర్తి నవభూమి మార్చి 29** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలోని పరిస్థితిని నేరుగా పరిశీలించారు.హాస్పిటల్ నిర్వహణ, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రిలో కొంతమంది వైద్యులు, సిబ్బంది విధుల్లో హాజరుకాని పరిస్థితిని గమనించారు.ప్రజలకు సేవ చేయాల్సిన వారే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించటం పట్ల ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ,వెంటనే జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి, డ్యూటీలో గైర్హాజరైన సిబ్బంది పై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ..ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా ప్రభుత్వ వైద్య సిబ్బంది వ్యవహరించటం అసహ్యం, సమయానికి విధులకు హాజరు కావడం ప్రతి ఉద్యోగి బాధ్యత, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఎమ్మెల్యే ఘాటుగా హెచ్చరించారు.అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి, అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకుని, అవసరమైన ఔషధాల సరఫరా, శానిటేషన్ మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.అలాగే, మాతా-శిశు విభాగాన్ని కూడా పరిశీలించి, ఏర్పాట్లపై

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి



అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరాగని కుమార స్వామి, పట్టణా అధ్యక్షులు కమ్మగాని నాగన్న,దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంత రావు, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య,మాజీ జెడ్పి కో ఆప్షన్ మెంబెర్ మహమ్మద్ మధార్, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కామారపు సునీల్, ఎస్సి సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్,మండల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

◆ తెలుగుదేశం పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న

**పాలకుర్తి నవభూమి మార్చి 29** జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ ఆఫీస్లో మండల అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న జండా ఆవిష్కరణ చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న మాట్లాడుతూ..1982 వ సంవత్సరం లో స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీనవర్గాల అభివృద్దే ధ్యేయంగా పార్టీని ఏర్పాటు చేయడం చేశారని,ఆనాడు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపిన మహనీయుడు ఎన్టీఆర్, రాబోవు రోజుల్లో తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ ని అధికారంలో తేవడానికి కృషిచేస్తామని పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చినటువంటి నాయకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేదల ప్రజల కడుపునింపి మహిళలకు ఆస్తిలో సమన హక్కు వాటా ఉండాలని వృద్ధులకు పింఛన్లు అందజేసిన గొప్ప మహనీయుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ ఆంధ్ర పార్టీ కాదు హైదరాబాదు నడిబొడ్డున పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చిన పార్టీ అని,ఈ పార్టీని తెలంగాణలో మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని బడుగు బలహీన వర్గాల ప్రజలు మళ్ళీ ఏకమై తెలంగాణలో తెలుగుదేశం పార్టీని అధికారంలో కి తేవడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలనీ ల్యాబ్ వెంకన్న అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య,వరంగల్ పార్లమెంట్



హడాక్ కమిటీ మెంబర్ పసులాది ఉపేందర్, గజ్జల్లి విమల తెలుగుదేశంపార్టీ మహిళ మండల పార్టీ అధ్యక్షురాలు, గుగులోతు రమేష్ తెలుగుదేశంపార్టీ మండల ఉపాధ్యక్షులు పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం పాఠశాలలో ఉగాది,రంజాన్ వేడుకలు

**మంగపేట, మార్చి 29(నవభూమి ):**కమలాపురం జడ్పిహెచ్ ఎస్ పాఠశాల లో ఉగాది పర్వదిన సందర్భంగా శనివారం విద్యార్థులు ఉగాది పచ్చడి, సేమ్యా తయారు చేసి అందరికి అందించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితం లో కష్టసుఖాలు, బాధ రోగాలు ఎన్ని వచ్చిన ధైర్యం గా ఎదుర్కోవాలని వాటికి గుర్తు గానే ఉగాది పచ్చడిలో తీపి పులుపు వేప పువ్వు కారం ఉప్పు వంటి షేడరుచులు ఉంటాయని పేర్కొంటూ విద్యార్థులు అందరికి రంజాన్ మరియు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఎం గడ్డి శ్రీనివాస్, ఉపాధ్యాయులు నర్సింహా రావు, నాగమ్మ, నాగ లక్ష్మి, నరేష్



మౌలాలి, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ ఎస్ రాజుపేట పాఠశాలలో ఎక్స్‌ఫర్ట్ టాక్స్ ప్రోగ్రాం



**మంగపేట, మార్చి 29(నవభూమి ):**పీఎం శ్రీ రాజపేట ఉన్నత పాఠశాలలో శనివారం రోజున పీఎం శ్రీ స్కీం లో భాగంగా ఎక్స్పర్ట్ టాక్స్ ప్రోగ్రాం నిర్వహించారు. పాఠశాల సీనియర్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మద్దెల నాగమణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో టి. విజయ్ కుమార్ అర్కిటెక్ట్ మరియు అర్బన్ డెవలప్మెంట్ విద్యార్థుల కు ఫేమస్ లీడర్స్ ఐన ఏపిజె అబ్దుల్ కలాం, పివి.సింధు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సునీత విలియమ్స్ మొదలైన వారి జీవితచరిత్రలు, వారు సాధించిన విజయాలు, ఏ విధంగా కష్టం ను ఇష్టం తో పై స్థాయి కి వచ్చారో తెలియజేశారు. మద్దెల నాగమణి మేడం మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే మీ జీవిత లక్ష్యాలను ఎన్నుకోవాలని కోరారు.అదేవిదంగా భవిష్యత్ లో కలెక్టర్, డాక్టర్, పోలీస్, టీచర్, బిజినెస్, ఐటీ రంగాల వంటి ఏమేమి కావాలి అనుకుంటున్నన్నారు అని కెరీర్ గైడెన్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రామారావు, పద్మ, శ్రీనివాస్, మహాదేవి, పోషన్న, రాజయ్య, పావని, రాజ్యలక్ష్మి, ప్రసాద్, గడ్డం శ్రీనివాస్, గణేష్,నాగమణి, ప్రవీణ్,వీరనారాయణ, జామున,సుజాత,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోండి

### ప్రాపర్టీ టాక్స్ వసూల్లు వేగవంతం కావాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 29** ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు 25శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి.ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాపర్టీ టాక్స్ వసూలుపైన మున్సిపల్ అధికారులతో సమీక్షించారు ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఇప్పటి వరకు ఎంత మంది దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ రుసుము కట్టారని, పన్ను వసూళ్లు ఎంత మేరకు జరిగాయని మున్సిపల్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ రాయితీని వినియోగించు కునేలాగా దరఖాస్తు దారులకు ఫోన్ చేసి మరోసారి అవగాహన కల్పించాలన్నారు అలాగే పన్నువసూల్లో పురోగతి ఉండాలనీ ఆన్నారు ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,మేనేజర్ రాములు టిపిఓ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు



## పూర్తిగా మాయమవుతున్న పల్లె ప్రకృతివనాలు

◆ బారతీయ జనతాపార్టీ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బొల్లి కొండ సాంబయ్య

**మంగపేట, మార్చి 29(నవభూమి):**మంగపేట మండలం, నరసింహ సాగర్ గ్రామం లో ప్రధాన రహదారి పక్కన సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్నటువంటి పల్లె ప్రకృతి వనాన్ని బిజెపి నాయకులు సందర్శించారు, లక్షల ప్రజాధనం వెచ్చించి రకరకాల పూలు, పండ్లు, నీడనిచ్చే చెట్లతో గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటుచేశారు, నాడు కళకళలాడుతూ కనిపించే పల్లె ప్రకృతి వనాలు నేడు కాంగ్రెస్ పాలనలో చుక్క నీరు లేక ఎండిపోయి కాల హీనంగా కనబడుతున్నాయి, లక్షలు వెచ్చించి వేసిన బోరును సైతం వాడుకోలేని పరిస్థితి ఉన్నది అంటే ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన అని అన్నారు,ప్రభుత్వం హరితవనల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం బాధాకరం అధికారులు వనాల నిర్వహణ ఏమాత్రం పట్టించుకోవడం లేదు,లక్ష ల ప్రజాధనం వృధా అవుతున్న పట్టించుకోకపోవడంపై ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసహనం వ్యక్తం చేస్తున్నారు, ఉపాధి హామీ పథకం కింద లక్షల రూపాయలు వెచ్చించి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు ఉపాధి హామీ సిబ్బంది పర్యవేక్షణలో మొక్కలను కాపాడి,వాటి బాధ్యత గ్రామపంచాయతీలకు అప్పగించారు, ఇప్పుడు వాటి పరిస్థితి అధ్వానంగా తయారయింది, పల్లె ప్రకృతి వనాల వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు, మొక్కలు దెబ్బతినకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేయాగా కంచె లు పడిపోయి సిమెంట్



స్తంభాలు విరిగిపోయి కనిపిస్తున్నాయని,మరి కొన్ని చోట్ల ప్రకృతి వానాలు తాగుబోతులకు అడ్డాలుగా మారాయి, చుక్క నీరు లేక కాపు కాస్తున్న మొక్కలు సైతం ఎండిపోతు కనిపిస్తున్నాయి ,ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలను కాపాడాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో బూత్ అద్యక్షులు,మధుసూదన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ నవీన్ పాల్గొన్నారు.

## వైద్య వృత్తిలో అంకితభావం చూపిన డాక్టర్ మురళీధర్‌కు ఘనంగా వీడ్కోలు

**మహబూబాబాద్, మార్చి 29, నవభూమి ప్రతినిధి:** వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, పేదలకు నిస్వార్థ సేవలు అందించినప్పుడే వైద్యులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా సేవలందించి పదవీ విరమణ చేస్తున్న డాక్టర్ మురళీధర్ సన్మానోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈ ఎమ్మెల్యేలు, ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా సేవలు అందించిన డాక్టర్ మురళీధర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్, పదవీ విరమణ మహోత్సవంలో డాక్టర్ మురళీధర్‌ను ఘనంగా సన్మానించి, మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొంటూ, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంలో గతంలో జిల్లాలో వైద్యాధికారులుగా పనిచేసిన డాక్టర్ హరీష్ రాజ్, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ అంబరీష్, డాక్టర్ కళావతి భాయ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సుధీర్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డిప్యూటీ డెమో ప్రసాద్, కేవి రాజు, పురుషోత్తం, శారద, గీతా హెల్త్ ఎడ్యుకేటర్లు, శ్రీనివాస్





సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## అమావాస్య సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

◆ జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్

**పాలకుర్తి నవభూమి మార్చి 29** పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రం లో అమావాస్య అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, రాపాక ఉపేందర్ ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది. అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి. అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు. ప్రతి అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,జిల్లా నాయకులు దొడ్డ వెంకటేశ్వర్లు,మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బిజ్జల సోమన్న, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాపాక ఉదయ్,ఆవిరినేనిపోతన రావు,అల్లాడి వాసవి, మరియు పాల్గొన్నారు.



# ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు





**మహాముత్తారం మార్చి29 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని గౌతమ్ మోడల్ ప్రాథమిక పాఠశాల (ప్రైవేట్)లో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ వల్లపురెడ్డి రామచంద్రారెడ్డి, కరస్పొండెంట్ వల్లపురెడ్డి సౌజన్య హాజరయి.. ఉగాది యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. షడ్రుచులతో తయారుచేసిన ఉగాది పచ్చడిని విద్యార్థులకు తినిపించారు. ఒకరికొకరు విద్యార్థులు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు దాసరి మౌనిక, గావిడి రవళి, లక్ష్మి, విరోనిక పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతు పనులు తక్షణమే ప్రారంభించాలి



**మహాముత్తారం మార్చి29 నవభూమి:** మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం, నర్సింగాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణ సౌకర్యానికి ఆటంకం కలుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాంబర్ రోడ్డుపై కంకర కొట్టుకపోయి అక్కడక్కడ గుంతలు ఏర్పడ్డాయని దారి బాగోలేక ప్రయాణానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ రోడ్డు భూపాలపల్లికి వెళ్లే రహదారి కావడంతో నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండి వాహనాలు ఒకదానికొకటి ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు నిర్మాణ పనులు ప్రారంభించి తక్షణమే పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉపాధి కూలీకి రోజు 600.రూ చెల్లించాలి

## ఆర్టిఐ మండల కన్వీనర్ కాసర్ల రాజుకుమార్



**మహాముత్తారం మార్చి29 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ఉపాధి హామీ పథకం కూలీలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆర్టిఐ మండల కన్వీనర్ కాసర్ల రాజుకుమార్ అన్నారు. ఒక్కొక్కరికి రోజు కూలి 600 రూ"లు చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మారుమూల గ్రామాల్లో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. కొలతలు పెట్టి పని చేయించడంతో కూలీలకు రోజువారి వేతనం 100 రూ" మాత్రమే పడుతున్నాయని ఈ విధంగా ఉపాధి హామీ కూలీలు శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. కొలతల నిబంధన తొలగించి రోజువారి కూలీ 600 రూ" చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలు వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పాలకుర్తి సోమన్నకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి



**పాలకుర్తి నవభూమి మార్చి 29** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారికి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారుల పూర్ణకుంభ స్వాగతం పలికి, స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముడిపై అన్న దాడి తీవ్ర గాయాలు



**కాటారం,మార్చి 29 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని వీరాపూర్ గ్రామ పంచాయతీ కీ చెందిన బొమ్మ మనోహర్ రెడ్డి, బొమ్మ హరిప్రసాద్ రెడ్డి అన్నదమ్ములు,వారు ఇద్దరు కాటారంలో నివసిస్తున్నారు. వారి ఇద్దరి మధ్య కొన్ని సంవత్సరాల నుండి భూమి పంపకాల విషయంలో ఇద్దరి మధ్య తగాదాలు వున్నాయి.ఈ విషయం లో ఆగ్రహానికి గురి అయి మనోహర్ రెడ్డి తన తమ్ముడు హరిప్రసాద్ రెడ్డి పై పెద్ద కర్ర తో దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి కుటుంబ సభ్యులు హాస్పిటల్ కీ తీసుకు వెళ్తే డాక్టర్స్ ప్రథమ చికిత్స అనంతరం తలకు ఆరు కుట్లు వేశారు.అనంతరం కుటుంబ సభ్యులు కాటారం పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేసినట్లు స్థానికులు తెలియజేసారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

# ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

## వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 29** ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అన్నారు. ఉగాది పచ్చడిలాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని వారి ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# మండల అభివృద్ధి పనులపై శ్రీనుబాబు దృష్టికి తీసుకెళ్లిన చకినాల రాజు



**మహాముత్తారం మార్చి29 నవభూమి:** మహాముత్తారం మండల అభివృద్ధి పనులపై రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు గారికి తెలియజేసినట్లు మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు పేర్కొన్నారు. ఈ విషయంపై శ్రీనుబాబు స్పందిస్తూ మహాముత్తారం మండలకు సంబంధించిన అభివృద్ధి పనులకు మా వంతు కృషి తప్పకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఐటీ మినిస్టర్ గారితో మాట్లాడి అన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేపిస్తానని తెలియజేశారన్నారు. మా ప్రాంత అభివృద్ధి పట్ల స్పందించిన దుద్దిల్ల శ్రీనుబాబు గారికి మహాముత్తారం మండల ప్రజల తరపున మరియు కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు చకినాల రాజు పేర్కొన్నారు.

# మద్యం దుకాణాలపై రాష్ట్ర ప్రోహిబిషన్,ఎక్సైజ్ డైరెక్టర్‌కు పిర్యాదు



**కాటారం,మార్చి 29 నవభూమి ప్రతినిధి:** కాటారం సబ్ డివిజన్ పరిధిలో విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపులను నియంత్రించాలని శనివారం రాష్ట్ర ప్రోహిబిషన్,ఎక్సైజ్ డైరెక్టర్ కు కాటారం గ్రామానికి చెందిన యువకుడు రామిల్ల రాజబాపు ం ఫిర్యాదు చేశారు. వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపులకు అధిక రేట్లతో మద్యంను సరఫరా చేస్తూ,వినియోగ దారులకు కావలసిన బీరు,లిక్కర్ బ్రాండ్లను అందుబాటులో ఉంచడం లేదని ఫిర్యాదు చేశారు. మద్యం షాపులలో మందు ప్రియులు అధికంగా తాగే కింగ్ ఫిషర్ కంపెనీకి సంబంధించిన బీర్లు బ్రాందీ షాప్ లలో అమ్మడం లేదని, కేవలం బెల్ట్ షాపులకు అమ్ముకుంటూ సొమ్ము చేసు కుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.బెల్ట్ షాపులలో ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల రక్తాన్ని త్రాగు తున్నారని పిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు.ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన పలితం లేదని,ఎక్సైజ్ శాఖ వారికే అధికారులు వత్తాసు పలుకుతున్నారని పేర్కొన్నాడు.ఇంకా డివిజన్ లోని మద్యం దుకాణాలలో అవకతవకల పై పిర్యాదు చేసినట్లు తెలిపాడు.అధికారులు స్పందించి సామాన్య మానవులకు అన్ని బ్రాండ్లు మద్యం దుకాణాల లో లభ్యమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరాడు.ఈ తతంగాన్ని దగ్గరుండి నడిపిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు కాటారం గ్రామ నివాసి రామిల్ల రాజబాపు తెలియజేశాడు.

# పలు బీఆర్ఎస్ మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

**పాలకుర్తి నవభూమి మార్చి 29** చెన్నూరు సోమలక్ష్మి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి:జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఆర్య వైశ్య వర్తక సంఘం చెన్నూరు వెంకటేశ్వర్లు,తల్లి చెన్నూరు సోమలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులు ఓదార్చారు.మృతుడు గాదరి ఈదయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి:జనగామ జిల్లా పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన ఉద్యమకారుడు గాదరి పెద్దాపురం,తండ్రి గాదరి ఈదయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు నిచ్చారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి జిల్లా మరియు మండల గ్రామ యువజన సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



